క్లుప్తంగా

వైభవంగా ప్రభోత్సవం


అమ్మవారి ఆలయం వద్ద ప్రభ

వేపాడ: మండలంలోని దబ్బిరాజుపేట గ్రామంలో దుర్గాలమ్మ పండగ సందర్భంగా సోమవారం ప్రభ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. గ్రామపెద్దలు, గ్రామస్తులు బండి ప్రభతో మేళతాలాలు, బాణాసంచాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి తోలేళ్ల ఉత్సవం నిర్వహించారు. పండగ నేపథ్యంలో ఉత్సవ కమిటీ సభ్యులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

గిరిజనులకు బియ్యం, దుస్తుల పంపిణీ


బియ్యం, దుస్తులు పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

బొండపల్లి: మండలంలోని మూలపాడులోని 40 గిరిజన కుటుంబాలకు ఏబీసీడీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు ఏ.సన్యాసినాయుడు ఆధ్వర్యంలో సోమవారం బియ్యం, దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులకు ఆర్థిక పొదుపు, ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించారు. ఆర్థికంగా బలోపేతం కావడానికి ఉన్న వనరులను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలో సూచించారు. స్థానిక పాఠశాల హెచ్ఎం పొసల సత్యనారాయణ, ఏబీసీడీ సంస్థ ఉపాధ్యక్షుడు జి.అప్పలనాయుడు, సభ్యులు వీరబాబు, పైడితల్లి పాల్గొన్నారు.

వలంటీర్లకు నియామకపత్రాలు


వలంటీర్లకు నియామక పత్రాలు అందజేస్తున్న ఎంపీడీఓ వేదవతి

బొండపల్లి: మండలంలోని గొట్లాం గ్రామంలో కొత్తగా నియమితులైన ఇద్దరు గ్రామవలంటీర్లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఏ.వేదవతి సోమవారం నియామక పత్రాలు అందజేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ అర్హులందరికీ పథకాలు అందించాల్సిన బాధ్యత వలంటీర్లదేనని అన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు మీసాల తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌గా మురళి బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న మురళీధరరావు

గుర్ల: మండలంలోని గూడెం పీఏసీఎస్ చైర్మన్ గారెడ్డి మురళీధరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించేందుకుచ రైతులకు రుణాలు, ఎరువులు సకాలంలో అందించేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఆయనకి వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు, వరదా ఈశ్వరరావు, తోట తిరుపతిరావు అభినందనలు తెలిపారు.

ఆర్వోబీపై గుంతలు పూడ్చిన పోలీసులు


గుంతల పూడ్చివేత పనులు చేయిస్తున్న ఎస్‌ఐ వీరబాబు

జామి: మండలంలోని భీమసింగి ఆర్వోబీపై గుంతలను జామి ఎస్‌ఐ వీరబాబు ఆధ్వర్యంలో స్థానికుల సహకారంతో పోలీసులు సోమవారం పూడ్చివేశారు. ఎస్‌ఐ దగ్గరుండి గుంతలను సిమెంట్‌తో పూడ్చివేత పనులు చేయించారు. హెచ్‌సీ మహేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రయాణికులు, స్థానికులు పోలీసులను అభినందించారు.

సోషల్ ఆడిట్‌పై ప్రజావేదిక

గంట్యాడ: ఉపాధి హామీ పనులను పారదర్శకంగా చేపట్టాలని ఎంపీపీ పీరుబండి హైమావతి అన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పనులపై ఇటీవల సోషల్ ఆడిట్ పూర్తికాగా.. ఆనివేదికలపై స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం ప్రజావేదిక నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ రోడ్లవిస్తరణ జరిగే ప్రాంతంలో మొక్కలు పాడైన చోట తిరిగి మొక్కలు నాటాలని, పనులకు హాజరయ్యేవారికి మాత్రమే మస్తర్లు వేయాలని తెలిపారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్వామా పీడీ ఉమా పరమేశ్వరి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఎంపీడీఓ భానోజీరావు, ఏపీడీ జనార్దన్, సోషల్ ఆడిట్ స్టేట్ రిసోర్స్ పర్సన్ చిరంజీవి, ఏపీఓ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవం


గంట్యాడ: ఎంపీపీ హైమావతిని సత్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు


చీపురుపల్లి: జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు నుంచి ఉత్తమ ఎంపీడీఓ పురస్కారాన్ని అందుకుంటున్న చీపురుపల్లి ఎంపీడీఓ రామకృష్ణరాజు


కొత్తవలస : కొత్తవలస జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవికి అవార్డు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు


శృంగవరపుకోట: ఎంపీడీఓ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు


చీపురుపల్లి: కర్లాం సర్పంచ్ బాణాన భాగ్యలక్ష్మిని సత్కరిస్తున్న ఎంపీపీ వెంకటనర్సమ్మ, జెడ్పీటీసీ శిరీష


ఎల్.కోట: ఎంపీడీఓ జ్ఞానేశ్వరరావును సన్మానిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు


కొత్తవలస: కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ రామస్వామిని సన్మానిస్తున్న ఎంపీపీ గోపెమ్మ

- ఉత్తమ పంచాయతీలకు పురస్కారాలు

పల్లెల అభివృద్ధిలో పంచాయతీలదే కీలక పాత్ర అని, గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని సచివాలయ వ్యవస్థతో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని ప్రజాప్రతినిధులు అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గాల్లోని మండల పరిషత్ కార్యాలయాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పేదరిక నిర్మూలన, ఆరోగ్యకర గ్రామం, బాల స్నేహపూర్వక గ్రామం, శతశాతం మంచినీటి సదుపాయం, పచ్చదనం, పరిశుభ్రత, స్వయం సమృద్ధి , మహిళా స్నేహపూర్వక తదితర విభాగా ల్లో ఎంపికైన ఉత్తమ పంచాయతీలకు సంబంధించిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలను, అలాగే ఉత్తమ పనితీరు కనబరిచిన ఎంపీడీఓలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలను సత్కరించారు. అలాగే జిల్లాస్థాయిలో ఉత్తమ సర్పంచ్‌లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు ఎంపీడీఓలను జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సత్కరించారు. – సాక్షి నెట్‌వర్క్


జామి: జామిలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సరయు


గుర్ల: సచివాలయ సిబ్బందిని సత్కరిస్తున్న ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ అప్పలనాయుడు తదితరులు


గజపతినగరం: పురిటిపెంటలో పంచాయతీ ఈఓ జనార్దనరావును సన్మానిస్తున్న జెడ్పీటీసీ తవుడు


బొండపల్లి: ఒంపల్లి సర్పంచ్ లండా నారాయణమ్మను సత్కరిస్తున్న ఎంపీడీఓ వేదవతి, నాయకులు


దత్తిరాజేరు: సన్మానం పొందిన సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులతో అధికారులు


గజపతినగరం: మదుపాడ,భూదేవిపేట,రంగుపురం గ్రామాల సర్పంచ్‌లను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


చీపురుపల్లిరూరల్(గరివిడి): ఏనుగువలస,దువ్వాం, శేరిపేట సర్పంచ్‌లను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు,అధికారులు


చీపురుపల్లిరూరల్(గరివిడి): చుక్కవలస పంచాయతీ సర్పంచ్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు,అధికారులు


గంట్యాడ: పెంట,శ్రీరాంపురం సర్పంచ్ మహేష్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ హైమావతి


వేపాడ: తొమ్మిది పంచాయతీల సర్పంచ్‌లను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అమ్మవార్లను దర్శించుకున్న ఝాన్సీ లక్ష్మి

మెరకముడిదాం: మండలంలోని పెదమంత్రిపేట, గర్భాం, చినరవ్వాం, బోడందొరవలస, లెంకపేట, నరసయ్యపేట గ్రామాల దేవతల జాతర సందర్భంగా తాడమ్మతల్లి, బంగారమ్మతల్లి అమ్మవార్లను మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి సోమవారం దర్శించుకున్నారు. అమ్మవార్లకు ప్రత్యేకపూజలు చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని అమ్మవార్లను వేడుకున్నట్లు ఆమె తెలిపారు. ఊటపల్లి సర్పంచ్ సంగంరెడ్డి వెంకటలక్ష్మి తదితరులు ఆమె వెంట ఉన్నారు.


అమ్మవార్లకు పూజలు చేస్తున్న ఝాన్సీలక్ష్మి

సంక్షిప్తంగా...

నేడు మంత్రి బొత్స పర్యటన

చీపురుపల్లి: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కర్లాం గ్రామంలో మంగళవారం పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కర్లాంలో ఉదయం 10 గంటలకు సచివాలయ భవనం, రైతుభరోసా కేంద్రం, పీఏసీఎస్ భవనం, పీహెచ్‌సీలో అదనపు వార్డు భవనాలు ప్రారంభిస్తారని తెలిపా రు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ అధ్యక్షులు, పార్టీ నాయకులు హాజరవ్వాలని కోరారు.

ఎంపీ నిధులతో అయిదు బోర్లు మంజూరు

జామి:అలమండ గ్రామంలో అయిదు తాగునీటి బోర్లు ఏర్పాటుకు విశాఖపట్నం ఎంపీ ఎం.వి.వి.సత్యనారాయణ తన ఎంపీ ల్యాడ్ నిధుల నుంచి రూ.4లక్షలు మంజూరు చేశారు.ఈ నిధులతో పలు ప్రాంతాల్లో చేతి పంపు బోర్ల తవ్వకాలను సోమవారం చేపట్టారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఐ.శ్రీనివాసరాజు, జగదీష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈ- గ్రంథాలయం ప్రారంభం

లక్కవరపుకోట: మండలంలోని గంగుబూడి గ్రామంలో సత్యసాయిట్రస్ట్ ఫర్ యూనివర్సిటీ వె ల్ఫేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ-గ్రంథాలయం, తాగునీటి ట్యాంక్‌ను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, కుమారస్వామి పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ


లైబ్రేరియన్‌కు పుస్తకాలు అందజేస్తున్న దాతలు

శృంగవరపుకోట: స్థానిక శాఖాగ్రంథాలయానికి పట్టణానికి చెందిన వ్యాపారి నారికేళబిల్లి సీతారామయ్య కుమారులు రూ.6000 విలువ చేసే పోటీ పరీక్షల పుస్తకాలను వితరణ చేశారు. పుస్తకాలను లైబ్రేరియన్ శ్రీధర్‌కు సోమవారం అందజేశారు. దాతలకు లైబ్రేరియన్ కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయ సంఘాల నిరసన

శృంగవరపుకోట: విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాశ్ చర్యలను ఖండిస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాటసమితి ఉద్యమ కార్యాచరణకు సిద్ధమయ్యిందని ఉపాధ్యాయ సంఘనేత జి.వి.రమణ చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖాధికారి ఏ.సి.వి.రమణ, వీరఘట్టం ఎంఈఓ కె.కృష్ణమూర్తి, జీసీడీఓ కె.రోజారమణి, కేజీబీవీ ఇన్‌చార్జి కె.రోహిణిలను సస్పెండ్ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను ఉపాధ్యాయులు ఖండించారు. అక్రమ సస్పెన్షన్‌లు రద్దు చేయాలని కోరుతూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు సోమవారం నిరసన తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల నేతలు జి.సూరిబాబు, ఎం.వి.ఏ.ఎస్.నారాయణ, వి.ఎస్.దేవుడు, కె.బంగారునాయుడు, ఎ.వి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

దత్తిరాజేరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం సోమవారం తెలిపారు. మండల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరుకావాలని కోరారు.

బీమా పథకాలను సద్వినియోగించుకోండి


అవగాహన కల్పిస్తున్న ఏపీజీవీబీ బీఎం అజిత్ కుమార్

వేపాడ: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఏపీజీవీబీ మేనేజర్ కె.అజిత్‌కుమార్ ప్రజలకు సూచించారు.మండల కేంద్రంలో బ్యాంకు ఖాతాదారులు, డ్వాక్రా సంఘాల సభ్యులకు బ్యాంకు సేవలు, బీమా పథకాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన పథకంలో 18 నుంచి 50 ఏళ్ల లోపు ఉన్నవారు వార్షిక ప్రీమియం రూ.436 చెల్లిస్తే, సదరు వ్యక్తి సహజ మరణం పొందినా రూ.2లక్షల బీమా అందజేస్తారన్నారు. ప్రధానమంత్రి సురక్ష యోజన పథకంలో 18 నుంచి 70 ఏళ్ల లోపు వారు కేవలం రూ. 20 వార్షిక ప్రీమియం చెల్లిస్తే.. సదరు వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబానికి రూ.2లక్షలు బీమా వర్తిస్తుందని చెప్పారు. బ్యాంకు ఖాతాదారులు ఏటా ఆటోడెబిట్ ద్వారా ప్రీమియం చెల్లించుకునే అవకాశముందన్నారు. డ్వాక్రా సంఘాలు సకాలంలో రుణాలు చెల్లించాలని కోరారు. ఐకేపీ వీఓఏ ఎస్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు ఇప్పించండి

వేపాడ: మండలంలోని తొమ్మిది గ్రామాల గిరిజనులకు వారు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇప్పించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ డిమాండ్ చేశారు. కొండగంగుబూడి గిరిజనులతో కలిసి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. తహసీల్దార్ స్పందించి సర్వే చేపట్టి పట్టాలు ఇప్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రతి సమస్యకూ పరిష్కారం

బొండపల్లి: ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ప్రతీ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి 'స్పందన' కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ వేదవతి తెలిపారు. సోమవారం నిర్వహించిన స్పందనలో ఎం.కొత్తవలస గ్రామానికి చెందిన వితంతువు కోరాడ రామకృష్ణ తనకు పింఛన్ మంజూరు చేయాలని, అలాగే వివిధ గ్రామాలకు చెందిన వారు వేర్వేరు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు.

తహసీల్దార్ శిక్షణకు సబ్ కలెక్టర్

కొత్తవలస: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ పి.శ్రీకర్ తహసీల్దార్ శిక్షణకు సోమవారం వచ్చారు.డీటీ హర్షవర్ధిని, సీఎస్‌డీటీలు గణపతిరావు,రమేష్ ఆయనకు స్వాగతం పలికారు. కొత్తవలస తహసీల్దార్‌గా ప్రస్తుతం జామి తహసీల్దార్ హేమంత్‌కుమార్ అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. శ్రీకర్ తహసీల్దార్ బాధ్యతలను పూర్తిస్థాయిలో స్వీకరించి నాలుగు వారాల పాటు శిక్షణ పూర్తి చేస్తారు. శ్రీకర్ 2022లో ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. సబ్ కలెక్టర్‌గా విజయనగరం జిల్లాకు వచ్చినట్లు ఆయన తెలిపారు.

'జగనన్నే మాభవిష్యత్' చారిత్రాత్మకం

- గజపతినగరం, ఎస్.కోట ఎమ్మెల్యేలు అప్పలనరసయ్య, శ్రీనివాసరావు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన, పథకాల అమలుపై 'జగనన్నే మా భవిష్యత్' పేరిట నిర్వహించిన మెగా పీపుల్స్ సర్వేలో రాష్ట్ర వ్యాప్తంగా కోటికి పైగా కుటుంబాలు పాల్గొనడం చారిత్రాత్మకంగా నిలుస్తుందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాల యంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన మెగా పీపుల్స్ సర్వేలో 15 వేల గ్రామ సచివాలయాల పరిధిలోని కోటీ 69 లక్షల కుటుంబాలను నేరుగా పార్టీ గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు కలిశారని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చి ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానాన్ని ఏర్పరచుకున్నారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల లబ్ధి పొందిన వారంతా తమ ఇంటికి పెద్దదిక్కుగా జగన్ ఉన్నారని సంతోషంగా చెబుతుండడాన్ని చూసి ఒక ఎమ్మెల్యేగా తనకు ఎంతో సంతృప్తి కలిగిందని తెలిపారు. విద్యాదీవెన, వసతిదీవెన, అమ్మ ఒడి,విద్యాకానుక తదితర పథకాల ద్వారా తమపిల్లలను సంతోషంగా చదివించు కోగలుగుతున్నామని తల్లిదండ్రులు చెబుతున్నారని అన్నారు. 'జగనన్నే మా భవిష్యత్' ను విజయవంతం చేసిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు.

తప్పుడు వార్తలపై మండిపాటు

అనుమతులు లేకుండా ఇష్టానురాజ్యంగా గ్రావెల్‌ను తరలిస్తున్నట్లు తమపై పచ్చమీడియా తప్పుడు కథనాలు రాస్తోందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య మండి పడ్డారు. గ్రావెల్ తవ్వకాలకు తహసీల్దార్ అనుమతులు ఉన్నాయని ఓ వైపు రాస్తూనే.. మరో పక్క అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నట్లు పొంతనలేని రాతలు రాసి తమపై బురదజల్లే ప్రయత్నం చేయడం మంచిది కాదని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని రాయాలని హితవు పలికారు. జెడ్పీటీసీ గార తవుడు, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, మండల జేసీఎస్ కన్వీనర్ కె.సుబ్రహ్మణ్యం, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఎస్.పైడిరాజు, సీనియర్ నాయకులు మండల సురేష్, బెల్లాన త్రినాథరావు, రేగ సురేష్, బైరెడ్డి శ్రీను,లెంక గణేష్, సుధాకర్ పాల్గొన్నారు.

45 వేల గడపలకు జగన్ సైన్యం

కొత్తవలస: 'జగనన్నే మాభవిష్యత్' కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో నిర్వహించిన మెగా పీపుల్స్ సర్వే ఎస్.కోట నియోజకవర్గంలో సుమారు 86 వేల గడపలకు సోమవారం నాటికి 45 వేల గడపలు పూర్తయిందని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చెప్పారు. మండల కేంద్రంలోని తన క్యాంపు ఆఫీస్‌లో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలి నాయుడుబాబు, నియోజకవర్గంలోని అయిదు మండలాల ముఖ్యనాయకులతో కలిసి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించా రు. ఈసందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్‌సీ పీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమపాలన చరిత్రాత్మకమని, దేశంలోఏ రాష్ట్రంలోనూ ఈ స్థాయిలో పథకాలు అమలు కావడం లేదని స్పష్టం చేశా రు. జగనన్న మాభవిష్యత్ కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి పథకాల అమ లుతీరు, సమస్యలపై సర్వే చేయడం అమోఘమని, ఇటువంటి కార్యక్రమం గతంలో ఎవరూ చేపట్టలేదని అన్నారు. ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ టీడీపీ పాలన అంతా మోసం,వంచనతో సాగిందని అన్నారు. సీఎం జగన్ మాట ఇస్తే..చేసి చూపిస్తారని, అందుకే ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ వేచలపు చిన్నరామునాయుడు, కొత్తవలస,ఎల్.కోట,వేపాడ ఎంపీపీలు ఎన్.గోపెమ్మ, గేదెల శ్రీనివాసరావు, దొగ్గ సత్యవంతుడు, కొత్తవలస,వేపాడ జెడ్పీటీసీలు నెక్కలి శ్రీదేవి, ఎస్.అప్పారావు,కొత్తవలస మార్కెటింగ్ కమిటీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, వేపాడ,ఎల్.కోట, జామి మండలాల పార్టీ అధ్యక్షులు, జేసీఎస్ మండల ఇన్‌చార్జిలు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.


'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంలో కోటికి పైగా కుటుంబాలు భాగస్వామ్యం అయినట్లు కరపత్రాలు చూపిస్తున్న ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ రఘురాజు, తదితరులు

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు


శ్మశానవాటికను పరిశీలిస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

చీపురుపల్లి: పట్టణంలోని హడ్కోకాలనీ, కుమ్మరికాలనీకి చెందిన శ్మశాన వాటికకు మెటల్‌రోడ్డు నిర్మాణానికి తన ఎంపీ ల్యాడ్ నుంచి నిధులు మంజూరు చేస్తామని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ స్పష్టం చేశారు. హడ్కోకాలనీ, కుమ్మరికాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు సోమవారం ఆయన శ్మశాన వాటిక దారిని పరిశీలించారు. శ్మశానవాటికకు రోడ్డు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆ కాలనీల వాసులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ స్పందిస్తూ ఎంపీ ల్యాడ్స్ నుంచి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని, తక్షణమే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. శ్మశానవాటిక అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు.ఎంపీటీసీ గిరడ రాందాసు, మంగళగిరి శ్రీను, కరణం ఆది, సూరు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పేదోడికి ఆర్థిక భరోసా

కొత్తవలస: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద,బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆర్థికభరోసా కల్పిస్తున్నాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. కొత్తవలస మేజర్ పంచాయతీలోని సచివాలయం-2 పరిధిలో సోమవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసున్నారు. సమస్యల పరిష్కారంపై దృష్టిసారిస్తామన్నారు. సర్పంచ్ ఎర్రా రామస్వామి, ఏఎంసీ చైర్‌పర్సన్ మూకల కస్తూరీ, ఎంపీపీ ఎన్.గోపెమ్మ, జెడ్పీటీసీ నెక్కలి శ్రీదేవి, వేపాడ ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, పీఏసీఎస్ చైర్మన్ గొరపల్లి శివ, జగనన్నే మా భవిష్యత్ కొత్తవలస మేజర్ పంచాయతీ సచివాలయం-2 పరిధిలో పీఎంఎల్ కాంప్లెక్స్ సమీపంలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు నిర్వహించిన 'జగనన్నే మా భవిషత్' కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి